క్లుప్తంగా

నేడు కురెళ్లగూడెంలో సచివాలయం ప్రారంభం



కురెళ్లగూడెంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం

భీమడోలు: గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమం పరవళ్లు తొక్కుతున్నాయి. మండలంలోని కురెళ్లగూడెం, పాత అంబర్‌పేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాలను ఈనెల 22వ తేదీ శనివారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించనున్నారు. ఒక్కొక్క భవనానికి రూ.40లక్షల చొప్పున రూ.80లక్షల నిధులు వెచ్చించింది. సుందరంగా తీర్చిదిద్దిన భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. నిర్వాహకులు వాటిని ముస్తాబు చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మానస పుత్రిక సచివాలయ వ్యవస్థకు నాంది పలికి ప్రతి ఐదు వేల జనాభా గల గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం(వెల్‌నెస్ కేంద్రాలు) ఏర్పాటుకు శ్రీకారం పలికారు. కురెళ్లగూడెంలో రూ.40లక్షలు, పాత అంబర్‌పేటలో రూ.40లక్షల నిధులతో సర్వహంగులతో ఆధునిక వసతులతో సుందరంగా తీర్చిదిద్దారు. దీనితో ప్రభుత్వ సేవలు మరింత అందుబాటులోకి రానున్నాయి. ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

వట్టి వసంత్‌కుమార్ ఆశయ సాధనకు కృషి



గొల్లగూడెంలో అనుయాయులను కలిసిన వట్టి పవన్‌కుమార్

ఉంగుటూరు: దివంగత మాజీ మంత్రి వట్టి వసంత్‌కుమార్ కుటుంబానికి చెందిన వట్టి పవన్‌కుమార్ శుక్రవారం గొల్లగూడెం తదితర గ్రామాల్లో పర్యటించారు. వసంత్‌కుమార్ అనుయాయులను ఆయన కలిశారు. తిమ్మయ్యపాలెం, చేబ్రోలు, నారాయణపురం, అప్పారావుపేట, రాచూరు, సీతారామపురంలో ఆయన పర్యటించి ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించి వసంత్‌కుమార్ స్ఫూర్తితో ఆశయ సాధనకు కృషి చేస్తానని ఆయన అన్నారు. వసంత్‌కుమార్ మన మధ్యలేనపటికీ విలువలతో కూడిన రాజకీయాలు నడిపేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. వసంత్ కుమార్‌కు అనుయాయులకు అండగా ఉంటానని పవన్‌కుమార్ తెలిపారు. ఏపార్టీలో చేరేది త్వరలో వెల్లడిస్తానని తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ కాటి కిరణ్, డీసీసీబీ మాజీ డైరెక్టరు, బొమ్మిడి సొసైటీ మాజీ అధ్యక్షుడు మైలపరుపు గోపాలకృష్ణ, ముత్యాల బాలాజీ ఉన్నారు.

211 మందికి కంటి వైద్య పరీక్షలు

పెదపాడు: పెదపాడు కో ఆపరేటివ్ సొసైటీ ఆవరణలో సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్ సహకారంతో పరమహంస యోగానంద నేత్రాలయ సంస్థ, ఆంధ్రా బ్యాంకు విశ్రాంత ఉద్యోగులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 211 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 127 మందికి కళ్ల జోళ్లు ఉచితంగా ఈనెల 30 అందిస్తామని చెప్పారు. మరో 11మందికి శస్త్ర చికిత్సలు అవసరం కావడంతో వారిని వేమగిరిలోని నేత్రాలయ సంస్థకు పంపనట్లు వైద్యులు తెలిపారు. మిలిగిన వారికి ఉచిత మందులు అందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత్ర ఉద్యోగులు కట్నేని జనార్ధనరావు, మర్నారు శివ రామకృష్ణారావు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

ఏలూరు (టూటౌన్): మున్సిపల్ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు కోరారు. ఏలూరు నగర పాలక సంస్థ వద్ద రెండో రోజు శుక్రవారం మున్సిపల్ కార్మికుల దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి దనాల వెంకట్రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య, ఆర్ లింగరాజు, ఎ.జానుబాబు, బి.జగన్నాథరావు, పి.హైమావతి తదితరులు పాల్గొన్నారు.

వాహన మిత్ర వర్తింపజేయాలి

ఏలూరు (టూటౌన్): రవాణా రంగ కార్మికులందరికీ వాహన మిత్ర పథకం వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆర్ లింగరాజు కోరారు. స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షుడు బుద్దా సూరిబాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. లింగరాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి జె.గోపి మాట్లాడుతూ దేశంలో ఏటా రూ.20 వేల కోట్లు ఆదాయాన్ని సంపాదించి పెడుతున్న రవాణా రంగం తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ సుందరయ్య, గొడు రవీంద్రబాబు, దోమతోటి థామస్, పోచారపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

భీమడోలు: పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న జగనన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో చిరస్థాయిలో నిలిచారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలోని సచివాలయం-3 వద్ద శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అనంతరం 947 మందికి ధ్రువీకరణ పత్రాలను వాసుబాబు దరఖాస్తుదారులకు అందించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి హరిబ్రహ్మానాయుడు, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, ఏపీఎం సురేష్, ఏపీవో పద్మ, నాయకులు పుప్పాల బుజ్జులు, అడబాల బాబి, అమజాల కిషోర్, గ్రామ కార్యనిర్వాహణాధికారి సూర్యకుమార్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.



భీమడోలు : ఎంఎంపురంలో ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

పథకాలు వర్తింపచేయడంలో ప్రభుత్వం ముందంజ

ఉంగుటూరు: పేదలకు సంక్షేమ పథకాలు వర్తింపచేయడంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ముందంజలో ఉందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు,ఎ గోకవరం గ్రామాల్లో జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. ఈ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రాబోయే ఎన్నికలలో సీఎం జగన్‌కు ప్రజలంతా మద్దతు తెలపాలని వాసుబాబు కోరారు. ఉంగుటూరులో దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ట్రైస్కూటర్లు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ గంటాశ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు,డీఎల్‌డీవో వెంకటరమణ, తహసీల్దారు వెంకటరమణ, ఎంపీడీవో ఆంజనేయులు, డీటీ బొడ్డేపల్లి ప్రసాదు, ఏవో బాలిన వెంకటేష్, పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, ఉంగుటూరులో సర్పంచి బండారు సింధు, ఎ.గోకవరం సర్పంచి మిద్దే సత్యవతి ఎంపీటీసీ విజయనిర్మల,, సచివాలయ మండల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, ఎంపీటసీ సందక రాంబాబు పాల్గొన్నారు. ఆయా సభలలో సర్టిఫికెట్లను వాసుబాబు పంపిణీ చేశారు.

సీఎంకు వస్తున్న ఆదరణ చూడలేకే పవన్ వ్యాఖ్యలు

పెదపాడు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కుల, మత, ప్రాంత, వర్గ బేధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. దేశంలోని ఎంతో మంది సీఎంలు వలంటీర్ల సేవలను మెచ్చుకుంటే అది చూసి ఓర్వలేక పవన్ కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో పేదలకు వరమని అన్నారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి జగన్‌ను, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిని మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు అప్పన కనక దుర్గాప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్‌అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, ఏలూరు డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, స్థానిక సర్పంచ్ ఏనుగ అబ్రహం, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, తహసీల్దార్ జీ విజయకుమార్ రాజు ఏపీఎం దాసరి సుమలత, ఈఓఆర్డీ ఎస్ సూర్య కుమార్ ఈఓ ఎం వెంకటేశ్వరరావు. నర్ని కీర్తి, కె. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం

దెందులూరు: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారమవుతున్నాయని దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, మండల ప్రత్యేకాధికారి ఎస్ఎన్ కృపావరం అన్నారు. శుక్రవారం కొవ్వలిలో ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. దెందులూరు మండలాల సచివాలయ కన్వీనర్ వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు కట్టా ఏసుబాబు, గొల్ల కిరణ్, మండల వైస్ ఎంపీపీ గొల్ల నాగరాజు, సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, ఎంపీటీసీ గోరిపర్తి వరలక్ష్మి రంగారావు, తహసీల్దార్ ఎన్‌వీ నాంచారయ్య, ఎంపీడీఓ ఏబీపీవీ లక్ష్మి, గ్రామ కార్యదర్శి రంగనాయకమ్మ ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. సచివాలయాల ఎదుట మొక్కలు నాటారు. ఏపీఎం వేణుగోపాల్, ఎపీఓ దశరదరాంజీ, అసిస్టెంట్ ఇంజనీర్లు రాజేంద్ర, చౌదరి, ఎంఈఓ ఏవీఎస్‌వీ ప్రసాద్ పాల్గొన్నారు.

జగనన్న సురక్షలో 18,237 ధ్రువపత్రాల పంపిణీ

పెదవేగి : ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలు అందించేందుకు రూపొందించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా రూ 18,237 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందించారని పెదవేగి ఎంపీపీ తాతా రమ్య అన్నారు. శుక్రవారం పెదవేగి మండలం కూచింపూడి గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో 1,249 మందికి ధ్రువపత్రాలు అందించారు. సచివాలయ ఆవరణలో 100 మొక్కలు నాటారు. మండల కన్వీనర్ మెట్లపల్లి సూరిబాబు, సర్పంచ్ సొంగా ప్రవీణ్‌కుమార్, ఉపసర్పంచ్ పెద్ది శెట్టి వీర్రాజు, ఎంపీటీసీ కాలి చినబుద్దియ్య, పెదవేగి సొసైటీ చైర్మన్ పెనుమాక వెంకట సుబ్బారావు, గంగిరెడ్డి కృష్ణాంజనేయులు, సొంగ పోతురాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్ పాల్గొన్నారు.

భోగాపురంలో సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష సభలో 775 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు నాయకులు అందించారు. నాయకులందరు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, సర్పంచ్ దిమ్మిటి నాగమల్లేశ్వరి, ఉపసర్పంచ్ అబ్బదాసు రైతు, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి జానంపేట బాబు, మండల సచివాలయ కన్వీనర్ కేశన సతీష్ పాల్గొన్నారు.



పెదపాడు: తోటగూడెంలో మొక్క నాటుతున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ



దెందులూరు : కొవ్వలిలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, అధికారులు



పెదవేగి : కూచింపూడిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, స్థానిక నాయకులు, అధికారులు

నేడు వాసుబాబు పర్యటన

గణపవరం: ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఈనెల 22వ తేదీ శనివారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని క్యాంపు కార్యాలయ ప్రతినిధి అడపా రవి తెలిపారు. ఉదయం 9.30 గంటలకు భీమడోలు మండలం కురెళ్లగూడెంలో గ్రామ సచివాలయం నూతన భవనాన్ని ప్రారంభిస్తారు. 10.30 గంటలకు అంబర్‌పేట సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తారు. 11 గంటలకు అంబర్‌పేటలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు గణపవరం మండలం పిప్పరలో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.30 గంటలకు నిడమర్రు మండలం పెదనింద్రకొలనులో 184వ రోజు గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారని తెలిపారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

గణపవరం: అన్ని వ్యాధులకు మూలం దోమలు, అపరిశుభ్రతేనని, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం చేకూరుతుందని గణపవరం మండలం కేశవరం సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు జంపన పద్మావతి రమేష్‌రాజు అన్నారు. పిప్పర పీహెచ్‌సీ పరిధిలోని కేశవరంలో శుక్రవారం మండల పీఎంపీ అసోసియేషన్, వైద్య సిబ్బంది కలిసి అంటువ్యాధులు, దోమల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఇంటింటికి తిరిగి అపరిశుభ్రత, దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు., పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏఆర్‌కే పరమేశ్వర్లు, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

గణపవరంలో: ప్రజలు వ్యాధుల బారిన పడకుండా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని గణపవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు సంతోష్ నాయుడు, కిరణ్మయి అన్నారు. శుక్రవారం గణపవరం, పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఫీవర్ సర్వే నిర్వహించారు. సీహెచ్‌వో విల్సన్‌బాబు, పీహెచ్ఎన్ జి.వరలక్ష్మి, ఆరోగ్య సహాయకుడు యోహాన్, సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాదులను తరిమి కొట్టాలి

భీమడోలు: ఏపీ మరో మణిపూర్ కాకముందే బీజేపీతో పొత్తుపెట్టుకునే రాజకీయాల పార్టీలను బహిష్కరించాలని వైసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్ అన్నారు. భీమడోలులో శుక్రవారం రాత్రి మాట్లాడుతూ దేశంలో మతతత్వ పార్టీలున్నంత వరకు కుల వివక్షత కొనసాగుతుందన్నారు. మణిపూర్ హింసపై రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని కోరారు. కులాలను అడ్డుపెట్టుకుని కుల రాజకీయాలు చేసి మతోన్మాదులతో చేతుల కలిపిన సీఎం కాలేరని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడే ముఖ్యమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు.

ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం జగన్

- నారాయణపురంలో గడపగడపకు మన ప్రభుత్వం
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



ఎమ్మెల్యే వాసుబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన మరడ రమావతి మంగరావు స్థానిక నాయకులు

ఉంగుటూరు: ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు సీఎం జగన్‌మోహనరెడ్డి అనేక పథకాలు అమలు చేస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను, అధికారులను ఇంటింటికీ పంపుతున్నారని ఆయన అన్నారు. శుక్రవారం రాత్రి నారాయణపురంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికీ వెళ్లడం వల్ల వల్ల ప్రజల కష్టాలు స్వయంగా తెలుసుకునే అవకాశం ఏర్పడిందని ఆయన అన్నారు. ప్రతి ఇంటికీ అందిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ముందుగా ఎమ్మెల్యే వాసుబాబుకు ఏఎంసీ మాజీ చైర్మన్ మరడ రమావతి మంగరావు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, నాయకులు బళ్ల త్రిమూర్తులు, పుప్పాల గోపి, ఎంపీటీసీ సభ్యులు బండారు నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

పీఎంసీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

గణపవరం: గణపవరం మండల పీఎంసీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం గణపవరం లయన్స్‌క్లబ్ భవనంలో మండల శాఖ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. నూతన అధ్యక్షుడిగా ఎం.సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ ప్రభాకరరావు, కార్యదర్శిగా వి.శివశ్రీనివాసరావు, కోశాధికారిగా వి.అప్పారావు, సహాయ కార్యదర్శిగా కేవీ సత్యనారాయణ, గౌరవ సలహాదారుగా కేవీ సుబ్బరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన సభ్యులను పూలమాలలు వేసి దుశ్శాలువలతో సత్కరించారు. రాష్ట్ర పీఎంసీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు, రాష్ట్ర పీఎంపీ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఎస్.జయ సూర్య, జిల్లా నాయకులు ఏఆర్‌కే పరమేశ్వర్లు, జయరాం పాల్గొన్నారు.

వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

వలంటీర్లకు వందనం



భీమడోలు: గ్రామస్వరాజ్యం లక్ష్యం వలంటీర్ల వ్యవస్థ నెరవేరుస్తోంది. ప్రజలందరికీ అర్థవంతమైన సుపరిపాలనను అందించేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థకు రాష్ట్రంలో శ్రీకారం చుట్టి విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఈ వ్యవస్థ దేశ వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ఈ వ్యవస్థ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడుతోంది. క్లస్టర్ పరిధిలోని వలంటీర్లు ప్రభుత్వ సేవలను ప్రజల చెంతకే తీసుకెళుతూ వారికి అండగా నిలుస్తున్నారు. మా బిడ్డల మాదిరిగా సేవలందిస్తున్న వలంటీర్లపై అవగాహన లేని పవన్ కల్యాణ్ నిందలు వేయడం సమంజసం కాదు. పవన్‌కల్యాణ్ అనుచిత వ్యాఖ్యలు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

– డాక్టర్ పాము మాన్‌సింగ్, చైతన్య యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, భీమడోలు

విశేష సేవలందిస్తున్న వలంటీర్లు



దెందులూరు: రాష్ట్రంలో లక్షలాది మంది వలంటీర్లు దేశం మొత్తం అభినందించేలా విశేషమైన సేవలందిస్తున్నారు. కరోనా సమయంలో సైతం ధైర్యంగా వారు ముందుకు వచ్చి ప్రజలకు భరోసా కల్పించారు. అవగాహన లేని పవన్‌కల్యాణ్, పచ్చ నాయకులు వలంటీర్ వ్యవస్థను విమర్శించడం ద్వారా లక్షలాది మంది వలంటీర్లు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు , శ్రేయోభిలాషులు ఆవేదనకు గురయ్యారు. వారి ఆవేదన ఫలితాన్ని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ అనుభవించక తప్పదు. వలంటీర్లందరికీ వెలమ సంఘం మద్దతుగా ఉంటుంది.

– తొత్తడి కృష్ణ, వెలమ సంఘం జిల్లా నాయకులు

డిగ్రీ కోర్సులకు పెరిగిన ప్రాధాన్యత



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: గ్రామీణ యువత అవకాశాలను అందిపుచ్చుకుని యువత సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. శుక్రవారం ఉంగుటూరు మండలం నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసుబాబు మాట్లాడుతూ మారిన పరిస్థితులకు అనుగుణంగా డిగ్రీ కోర్సులకు ప్రాధాన్యత పెరిగిందని, ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయన్నారు. సభాఅధ్యక్షుడు ప్రిన్సిపాల్ టీకే విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రతిభ కలిగిన అభ్యర్థుల కోసం కంపెనీలు వెతుకుతున్నాయన్నారు. కంపెనీల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు సాధించాలన్నారు. జిల్లా ఉపాధి,శిక్షణ విభాగానికి చెందిన గట్టిమ్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ నైపుణ్యాలు, భిన్నంగా ఆలోచించే తెలివితేటలు సొంతం చేసుకోవాలన్నారు. సెట్ వెల్ సీఈవో మహరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల కన్వీనర్ మరడ మంగరావు, కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ యెలిశెట్టి పాపారావు బాబ్జి, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి పాల్గొన్నారు. సెటిల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జాన్‌కెనడీ, టూరిజం మేనేజరు పట్టాభి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.కొండరవి, వివిధ కంపెనీలు ప్రతినిధులు రాజేష్ (అపోలో ఫార్మసీ), శ్రీనివాసరావు (ఎస్‌బీఐ లైఫ్), నాగరాజు, (ఎయిర్ టెల్ పేమెంట్స్), ప్రశాంత మోహన్ (ముత్తూట్ ఫైనాన్స్) అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. వివిధ కళాశాలల నుంచి 147 మంది హాజరయ్యారు. 52 మంది పరీక్షలకు హాజరయ్యారు.

లక్ష్యాల సాధనకు కృషి చేయాలి



సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంఈఓ ఎవీఎస్‌వీ ప్రసాద్

దెందులూరు: విద్యాభివృద్ధి, పాఠశాలలో మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం నాడు-నేడు పథకానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నూరు శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని దెందులూరు మండల విద్యాశాఖాధికారి ఎవీఎస్‌వీ ప్రసాద్ అన్నారు. శుక్రవారం దెందులూరు ఎంఈఓ కార్యాలయంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో నాడు-నేడు ఫేజ్-2 అమలుపై సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో జరిగిన పనులు, జరుగుతున్న పనులు కార్యాచరణ ప్రణాళిక, రికార్డుల నిర్వహణ ప్రణాళికాబద్ధంగా చేయాలన్నారు. ఈ పనులపై తరుచూ మండల విద్యాధికారుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయన్నారు. మండల, జిల్లా కార్యాలయానికి నాడు- నేడు ఫేజ్-2 ప్రగతిని విధిగా తెలియచేయాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం పాఠశాలలవారీగా అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంఈఓ-2 అన్నమ్మ, నాడు-నేడు మండల ఇంజనీర్ చౌదరి ఉన్నారు.

నేడు కొప్పాకలో ఉచిత వైద్య శిబిరం

పెదవేగి : నేడు తానా ఫౌండేషన్, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెడికల్, క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పెదవేగి మండలం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు స్థానిక నిర్వాహకులు చెప్పారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

భీమడోలు: రాష్ట్ర, జాతీయ రహదారుల్లో ప్రయాణించే వాహనదారులు విధిగా హెల్మెట్లను ధరించాలని భీమడోలు ఎస్సై చావా సురేష్‌కుమార్ అన్నారు. గుండుగొలను పరిధిలోని హైవేపై శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలపై ఆయన కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. తద్వారా రోడ్డుపై సురక్షిత ప్రయాణం జరుగుతుందన్నారు. హైవేపై జరిగిన ప్రమాదాల్లో 75 నుంచి 80శాతం మంది ద్విచక్రవాహనదారులే మృతి చెందుతున్నారని, మిగిలిన 20శాతం రోడ్డు ప్రమాదాల్లో లారీలు, ఆటోలు, ఇతర వాహనాల చోదకులు మృత్యువాత పడుతున్నారన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడపవద్దని వారికి హితవు పలికారు. వాహనదారులు బీమా చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



హైవేపై ద్విచక్రవాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై చావా సురేష్‌కుమార్

విద్యాప్రమాణాలు పెంచాలి



గణవపరం ప్రభుత్వ డిగ్రీ కాలేజ తనిఖీ చేస్తున్న ఆర్‌జేడీ కృష్ణ

గణపవరం: విద్యాప్రమాణాల పెంపుతోపాటు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించాలని జోన్-2 రీజినల్ జాయింట్ డైరక్టర్ సీహెచ్ కృష్ణ అన్నారు. శుక్రవారం ఆయన గణపవరంలోని చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజిని తనిఖీ చేశారు. కళాశాల నిర్వహణ, బోధనాతీరు, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. కళాశాలలో జేకేసీ, గ్రంథాలయం, నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. అదనపు గదుల నిర్మాణం పరిశీలించి త్వరగా నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. నూతనంగా విద్యార్థుల ప్రవేశాలపై ఆరాతీశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి, వైస్ ప్రిన్సిపల్ మధురాజు, న్యాక్ కోఆర్డినేటర్ టి.అక్కిరాజు పాల్గొన్నారు.